**ఏప్రిల్** 20, 2014

# ప్రచార డయరీ 20/04/2014

**అరుణ్ జైట్లీ**

(రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు)

లోక్పాల్ నియామకంపై ఉన్న వివాదం అంతం కావడము లేదు. లోక్పాల్ చట్టం క్రింద నిబంధనలను యు.పి.ఎ. ప్రభుత్వం రూపొందించింది. ఆ నిబంధనలు ఆ చట్టానికే పూర్తి విరుద్ధముగా ఉన్నాయి. అలా వాటిని సవాలు చేస్తూ సుప్రీం కోర్టుకు వెళ్ళే అవకాశము ఉన్నది.

ఎన్నికల ప్రకటనకు ముందు, అతితొందరతో లోక్పాల్ అధ్యక్షుడను, సభ్యులను నియమించే ప్రక్రియను పూర్తి చేసేందుకు యు.పి.ఎ. ప్రభుత్వం ఉర్రూతలూగుతున్నది. త్వరితగతిన అర్హతదారులను వెతికే కమిటీని నియమించింది. ఉద్యోగస్తుల విభాగము ఈ కమిటీ బాధ్యతలను తమ సొంతము చేసుకొని, నియాకానికి అర్హులన్న వారి జాబితాను తయారు చేసింది. అందరూ, కొందరు అర్హతదారులను వెతికే కమిటీలోని వారితో సహా, అనుసరిస్తున్న ప్రక్రియను అనుమానిస్తున్నారు. ఆ కమిటీలోని ఇద్దరు ప్రఖ్యాత సభ్యులు, ఫలి ఎస్. నారిమాన్, జస్టిస్ కే.టి. థామస్ లు ఈ కారణముగా రాజీనామా చేసారు.

ఇప్పుడు అర్హతదారులను వెతికే కమిటీకి సమావేశానికి సరిపడా సభ్యులు లేరు. అర్హతదారులను వెతికే కమిటీని నియమించిన తరువాత జాబితాలోని వ్యక్తుల అర్హతలను పరిశీలించి, కొందరిని నియామకానికి సిఫార్సు చేస్తుంది. ఆ తరువాత అర్హతదారులను వెతికే కమిటీ ఆ పేర్లను ఆమోదించి, వాటిని రాష్ట్రపతికి పంపుతుంది.

ఇప్పటికి దేశములో సగానికిపైగా ఎన్నికల ప్రక్రియ ముగిసింది. ఎన్నికల ఫలితాలను ప్రకటించేందుకు, క్రొత్త ప్రభుత్వాన్ని నియమించేందుకు ఇక 26 రోజుల సమయం మాత్రమే మిగిలింది. తప్పకుండా ఓడిపోతారు అని తెలిసిన సమయములో యు.పి.ఎ. ఈ నియామకాలను తొందరపాటుతో చేయాల్సిన అవసరము ఉన్నదా? కచ్చితముగా లేదు.

ఈ సందర్భములో యు.పి.ఎ. ఈ నియామకాలను చేయడానికి పూనుకోవడము అనుచితము ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించడము అవుతుంది. అంతేకాకుండా, చట్టపరముగా కూడా ఈ చర్య అనుమానితము. అటువంటి తొందరపాటు లోక్పాల్ పై ఉన్న నమ్మకాన్ని అది ఉనికిలోకి వచ్చే ముందే ఒమ్ము చేస్తుంది. ఈ ప్రక్రియను వెంటనే నిలిపి వేయాలి. అర్హతదారులను వెతికే కమిటీ సమావేశాన్ని ఏర్పాటుచేసి, నియామకాలను పూర్తీ చేసే ప్రధాన మంత్రి కార్యాలయ ప్రయత్నం సఫలం కాకుండా చూడాలి.

ఒక వైపు డాక్టర్ మన్మోహన్ సింగ్ సెలవు తీసుకొనే సమయములో, తన ప్రభుత్వ ఉద్యాసన తప్పనిసరి అయిన పరిస్తితుల్లో, ఇటువంటి అనుచితమైన తొందరపాటుపై ఆయన ఆత్మవిమర్శ చేసుకోవాలి, ఎందుకంటే పార్టీ నాయకత్వం వత్తిడికి లోనయ్యి ప్రజాస్వామ్య సంస్థలను దెబ్బతీసిన ప్రధాన మంత్రిగా ఆయనను గుర్తిస్తారు. ఇప్పుడుకూడా అతను అనుచితమైన తొందరపాటుతో కొనసాగాలనుకొంటే, భారత ప్రజాస్వామ్య వ్యవస్థ మొత్తముకా కలిసి అతని ఈ చర్యను సఫలము కాకుండా చూస్తాయి. ప్రధాన మంత్రికి దీనివలన పోయిందేమీ లేదు, మిగిలి ఉన్న క్రొద్దిపాటి పరపతి కూడా ఉడిగిపోవడము తప్ప.

✵✵✵✵✵